Regd. No. H/NL 18

విడిప్రతి 40 పైసలు

శుక్రవారం 13-9-74

కౌసా +

చెంచామందు సేవించండి, ఆయాసము వెంటనే నివారణయగును. శక్తిప్రీగా తెగిపోయి హాయిగా నుండును. 'ఇసినోఫీలియా' కు చాలామంచిది. వ్యాధిని శాశ్వతముగా నివారించి శరీరమునకు బలముకలిగించు అత్యుత్తమ ఔషధము వెల: 200 మిలీ రు 4-75

ఏ. యస్. శర్మా

రాయాజీవీధి - నెల్లూరు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 46 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 37

పవర్ కెపాసిటర్స్

'సాథ్రో'- పెట్రోల్ సేవర్, 'ఆటోడిప్'- ఆటోమాటిక్ హెడ్‌లైటు డిప్పర్, సింగిల్ పేసింగ్ ప్రివెంటర్స్, ఓల్టేజి స్టెబిలైజర్సు, వైండింగ్ వైర్సు, మరియు ఇండస్ట్రియల్ ఎలెక్ట్రికల్ ఎక్విప్‌మెంట్సు మా వద్ద కలవు.

వెబర్ ఎలక్ట్రిక్ ప్ర. లి.,

కన్సల్టింగ్ ఇంజినీర్స్

జిల్లా కోర్టు యెదుట - నెల్లూరు-3

# ప్రతి పదిమంది ఓటర్లకు ఒక కాంగ్రెస్ సభ్యుడు!

## పి.సి.సి. లక్ష్యం: 1975 లో శాసనసభకు కూడా ఎన్నికలు జరిగేది నిజమైతే జిల్లా కాంగ్రెస్‌లకు మంచి గిరాకీయే!

గడిచినవారమంతా రాజధానిలో ఏమూల చూచినా జోరుగా సభలు సమావేశాలతోనే గడిచింది. గాంధీభవనంలో ఆంధ్రప్రదేశ్ తాత్కాలిక కాంగ్రెసు అధ్యక్షులు తిరుమాచనేని వెంకటనారాయణ, ముఖ్యమంత్రి వెంగళ్రావుగార్ల విశ్వామిత్ర సృష్టిగాచేసిన జిల్లా కాంగ్రెసు సంఘాల తాత్కాలికాధ్యక్షుల సమావేశం ఒకటి జరిగింది.

రాష్ట్రంలో కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వం కనీసం ఇరవైలక్షల వరకైనా చేర్పించాలన్నారు- 25 లక్షలు లక్ష్యంగా పెట్టుకున్నారు. మరి నాయకులకు తెలుసునో తెలియదోకాని యీ లక్ష్యం దురాశ

### వినాయక చవితికి కొత్త మంత్రులు?

గానే లెక్క వేయాలి! కనీసం వాస్తవికానికి చాలాదూరం. రాష్ట్రం జనాభా నాలుగున్నర కోట్లలో మూడున్నరకోట్లకు పైగా గ్రామీణ ప్రాంతాల్లో ఉంటారు; 85 లక్షల పైగా బస్తీజనం. ఇందులో ఆడవాళ్ళు, పిల్లలుకూడా ఉంటారు, ఓటర్లు 245 లక్షలు. మరి కాంగ్రెసు లక్ష్యం ప్రకారం అయితే ప్రతి పదిమంది ఓటర్లలోనూ- స్త్రీపురుష వివక్షత లేకుండా- ఒక కాంగ్రెసు సభ్యుడిని చేర్పించాలంటే సాధ్యమయేది కాదు కదా!

అందుకోసమే మాజీ రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షుడుగా పిడతల రంగారెడ్డి దొంగ కాంగ్రెసు సభ్యత్వంగూర్చి అనుభవపూర్వకమైన హెచ్చరిక చేశారు. ఇదివరకు అర్గనైజేషనుతో ఏ సంబంధం లేకపోయినా, గత అనుభవాన్నిబట్టి వెంకటనారాయణ ఒక విషయం చెప్పారు. ఇదివరకు కాంగ్రెసు సభ్యులను చేర్పించి ఒక మహానాయకుడు చందాకు బదులు మరానాగా ఒకచెక్కు ఇచ్చాడట; అది చెల్లుబడికాలేదు. మరి బల వంతంగా సభ్యత్వాలు సృష్టిస్తే ఏమవుతుంది? డబ్బు వసూలుచేసి గుటకాయస్వాహా చేయకపోతే అంతవరకే నయం కదా?

మరి జిల్లాకాంగ్రెసు సంఘాలను విశాల ప్రాతిపదిక మీద నిర్మించాలని ముఖ్యమంత్రి సలహా. అంటే అన్ని గ్రూపులకు ప్రాతి

**మా హైదరాబాదు విలేఖరి**


నిధ్యం ఇవ్వాలనో, మైనారిటీలకు, బలహీన వర్గాలకు తగిన సభ్యత్వం ఇవ్వాలనో కాబోలు తాత్పర్యం. ఏమయినా ధిల్లీకిపోయి ఆమోదముద్ర వేయించుకొనిరావాలి. జిల్లా కాంగ్రెసు సభ్యత్వం, కార్యనిర్వాహక సభ్యత్వమన్నా పెరపెరలాడేవారుంటారు- మంత్రులదగ్గర చేరడానికి అదొక పాస్‌పోర్టు. ఈమధ్య అనుబంధ సంస్థలు యూత్ కాంగ్రెసు, విద్యార్థిసంఘాలుకూడా దానికి పనికివస్తున్నాయి.

ఇంతకూ కొన్ని రాజకీయవర్గాల ఆలోచనల ప్రకారం ప్రధాని 1975 లోనే పార్లమెంటుకు, అసెంబ్లీలకు ఎన్నికలు ఒకేసారి పెట్టాలని అనుకుంటున్నదట. అదే నిజమయితే ఈసారి ఏర్పడే జిల్లాకాంగ్రెస్, రాష్ట్రకాంగ్రెసు సభ్యత్వాలకు, నాయకత్వాలకు మంచి గిరాకీ కలుగుతుంది. అంటే రాబోయే ఎన్నికలకు కాంగ్రెసు సంఘాల పునర్నిర్మాణమే ప్రాతిపదిక అవుతుంది; రాబోయే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలకు పునాదులు అవుతాయి కదా! చూదాయగానైనా అధికారవాంఛాపరులకు తెలిస్తే ఆస్తులను తాకట్టుపెట్టయినా జోరుజోరుగా సభ్యత్వం చేర్పించేస్తారనేది నిర్వివాదం.

ముఖ్యమంత్రి నిర్మొహమాటంగా, సూటిగా మాట్లాడతారనేది నిలబెట్టుకున్నారు- ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్ల సమావేశంలో మాట్లాడుతూ. ట్రాన్స్‌పోర్టు కమీషనరు సీతాపతి మాట్లాడుతూ రవాణా శాఖ సాధించగల, సాధించిన విషయాలను ప్రస్తావించి అదనపుసిబ్బంది కావాలన్నారు. సభను ప్రారంభిస్తూ రవాణా, పోలీసు, సేల్సుటాక్సు శాఖలవల్ల ప్రజలలో సదభి ప్రాయంలేదని, అవినీతి నిరోధకానికి కృషి చేయడానికి సిబ్బంది కావాలంటే ప్రభుత్వం తప్పక ఇస్తుందని ముఖ్యమంత్రి సమాధానమిచ్చాడు. కావాలంటే అజ్ఞాతంగా చిత్తూరుజిల్లానుండి శ్రీకాకుళం వరకు ఒకసారి అధికారులు ఏదైనాలారీలో ప్రయాణం చేస్తే తెలుస్తుందని చెప్పాడు. సభకువచ్చిన ఆఫీసర్లపై ముఖ్యమంత్రి ప్రసంగం ప్రభావం ఏమిటో మాత్రం తెలీదు. ఈయన కేం అలాగేచెప్తాడు-అనుకున్నట్టుంది.

రవాణాశాఖ మంత్రి పొక్కా రావు ప్రైవేటుబస్సు ఆపరేటర్లకు చక్కనిసలహా ఇచ్చాడు. ఎలాగూ బస్సు రూట్లు అన్నీ జాతీయమయేవే, అందుకని ఆ డబ్బు పరిశ్రమల పెట్టుబడిగా మార్చుకోమన్నాడు. వాళ్ళకు అది వంటపట్టితే దేనానికికూడా మంచిదే.

—కొరవ 12 వ పేజీలో



పశ్చిమాదిశ విహరిస్తున్న సూపర్‌సానిక్ 'కంకార్డ్' విమానం-ఆంగ్లో-ఫ్రెంచివారు మొట్టమొదటిసారిగా 1968 లో జారీన ప్రెస్టీజియస్ దృశ్యమిది. ప్రయోగం మొదలైన 28 నిముషాల తర్వాత తీసిన చిత్రం. నిన్నటి 'కంకార్డ్' చిత్రం పైవారం.

## 'కంకార్డ్' తిరిగి వెళ్లింది: చిన్న మోతపుట్టించింది!

మరొకసారి 'కంకార్డ్' ఉరిమింది. నిన్న- 12 తేది-ఉదయం సరిగ్గా 6-33 గంటలప్పుడు హఠాత్తుగా, ముందుగా ఎవరూ ఊహించడానికి, గమనించడానికి కూడా అవకాశమివ్వకుండా 'కంకార్డ్' దూసుకపోయింది.

ముందురోజు రాత్రంతా ముసురుపట్టి, తుంపరగా చినుకులు రాల్తున్నాయి. ఆకాశం మేఘావృతం కావడంతో నెల్లూరు నిద్రలేవడమే కాస్త ఆలస్యమైనట్టుంది. చాలామంది ముసుగులు తొలగించికూడా వుండరు. కాకుంటే దంతధావనాది కాలకృత్య నిర్వాహణలో నిమగ్నులై వుంటారు. ఆ సమయంలో-మునుపటి మాదిరే- దగ్గర్లో ఎక్కడో పిడుగు పడిందా అని పించింది. ఒకటికాదు; వెంట వెంటనే రెండు పిడుగులు రాలాయా-అనిపించేంతటి పెద్ద శబ్దం వినవచ్చింది. క్షణంలో సగమే! ఆ ధ్వనిననుసరిస్తూ వెంటనే విమానం వెళ్తున్నట్టు, మబ్బులు ఒరుసుకొని కదుల్తున్నట్టు దాదాపుగా రెండు నిముషాలసేపు శబ్దం వినవచ్చింది. ఎంతసేపు ఆకాశం వైపు చూపునిగిడ్చినా దట్టంగా కమ్ముకన్న మబ్బులు తప్ప పొగచార కాదుకదా, కనీసం గీరకూడా కంటుక్కేదు.

3 తేది ఉదయం ఇంగ్లండునుండి సింగపూర్ వెళ్లిన్న కంకార్డ్ తిరిగి 6 తేది

కొరవ 7 వ పేజీలో

హాయ్! హాయ్!

మంజు మిఠాయ్

రసాయనిక ఎరువులు వాడినప్పుడేకాదు

# సంకర వరి రకాలు ఏ పరిస్థితుల్లో అయినా స్థానిక రకాలకంటే ఎక్కువ పంట నిస్తాయి!

వర్షాధారంతో పండించినా, నీటిపారుదల వసతితో పండించినా స్థానిక వరి రకములకంటె ఎక్కువపంటనిచ్చే సంకర వరిరకములు ఏపరిస్థితులలోనైనా ఎక్కువ పంటనిస్తాయి. రసాయనిక ఎరువులను వాడినప్పుడుమాత్రమే ఈ కొత్త వరిరకములు ఎక్కువ పంటనిస్తాయనే అపోహ మన రైతులలో ఎక్కువగా వుంది. ఇది సరియైనదికాదు.

రసాయనిక ఎరువులు దొరుకుటయే కష్టంగావుండే ఈ రోజులలో రైతులు కష్టపడి సంపాదించిన స్వల్పమైన ఎరువులను ఈ కొత్తవరిరకాలకు వాడి, సాధ్యమైనంత ఎక్కువపంటను పండించవచ్చును.

## మసూరిరకం

ఈ రకములలోకూడా స్వల్పంగా ఉపయోగించిన నత్రజనికి గరిష్టపరిమితిలో పంటనిచ్చే వరిరకములను మాత్రమే రైతులు ఎన్నుకోవాలి. ఉదాహరణకు హెక్టారు (సుమారు 2½ ఎకరముల నేల)కు 40 కి.గ్రా. నత్రజనినిచ్చే ఎరువును వాడినా మసూరిరకంవరి 3,000 కి.గ్రా.కు పైగా పండుతుంది. చిత్రమేమిటంటే అందరూ అనుకునేటట్టుకాకుండా అసలు నత్రజని ఎరువును వేయకపోయినా ఎక్కువ పంటనిచ్చే కొత్తరకాలు స్థానిక రకములకంటె నిశ్చయంగా ఎక్కువ పంటనిస్తాయి. ఈ విషయంలో రైతులు ఏవిధమైన సందేహమూ పెట్టుకోనవసరంలేదు.



## రైతు అవలంబించే పద్ధతుల ప్రాధాన్యత

వాడిన ఎరువులు ఎంత తక్కువగా వున్నా రైతు అవలంబించే వ్యవసాయపద్ధతులను అనుసరించి పంట వుంటుంది. అందుచేత ఈ క్రిందిసూచనలు ప్రతిరైతూ అవలంబించి, సాధ్యమైనంత ఎక్కువ పంటను పండించవచ్చును.

## ఎంతలోతులో నాటాలి?

1. వరినారు సుమారు 6 అం. ఎత్తు, 4 ఆకులు వేసినవానిని దగ్గరగా, లోతుగా కాకుండా నాటినట్లయితే బాగా పిలకలు పెట్టి, నేలనుండి నత్రజనిని ఎక్కువగా గ్రహించి, వేళ్ళు విస్తారంగా వ్యాపించుటకు అవకాశం వుంటుంది. దీనివలన నేలలోని నత్రజని వృథాకాకుండా వరి

—తరువాయి 10 వ పేజీలో



జొన్నే కాదు మొక్కజొన్నా రైతుకు లాభదాయకమైనదే!

# ఫలితం తక్కువైనా మనకు పశుసంపద పుష్కలంగావుంది!

(డాక్టర్ ఎం. ఎస్. స్వామినాథన్)

మన వృక్షసంపదవలెనే పశుసంపద కూడా అపారమైనది. 1966 లెక్కల ప్రకారము 1760 లక్షల పశువులు, 530 లక్షల గేదెలు- దున్నలతోసహా- మొత్తము 3,440 లక్షల జంతువులు మనకు వున్నాయి.

ఆవులు, గేదెలలో మనకు మేలైన జాతులు వున్నాయి. విదేశములనుండి కొని రాబడిన హోల్‌స్టీన్, బ్రౌన్‌స్విస్, జెర్సీ రకములు పశుగణాభివృద్ధికి విరివిగా ఉపయోగించబడుతున్నాయి.

మనకు లభ్యమయ్యే పాలలో 60 శాతమునకు పైగా 284 లక్షల ఆవులు, గేదెలనుండి లభించుతున్నాయి. అయితే, వీటిలో అత్యధికంగా పాలిచ్చే ఆవులు, గేదెలు యూరప్, అమెరికా దేశములలో విరివిగా పాలిచ్చే ఆవులు, గేదెల పాల దిగుబడిలో కేవలం 4 వ వంతు పాలను మాత్రమే ఇస్తున్నాయి!

ప్రపంచంలోని గొర్రెలలో 4.2 శాతం గొర్రెలు మనదేశంలో వున్నాయి. 1966 లెక్కల ప్రకారం మనదేశంలో 420 లక్షల గొర్రెలు వున్నట్లుతేలింది. వీటిద్వారా ఉన్ని, మాంసం, పాలు లభించుటయే కాక, వాటినుండి 155 లక్షల యూనిట్ల చర్మములు, 21 లక్షల ఉన్నుల ఎరువు లభించుతూంది. మెట్టప్రాంతములలోను, ఒకమోస్తరు మెట్టప్రాంతములలోను, అత్యుష్ణముగావుండే రాజస్థాన్ ఎడారులలోను, అతిశీతలంగావుండే లడాక్ ప్రాంతంలోను గొర్రెలను విస్తారంగా పెంచుటకు అవకాశములు వున్నాయి.

మనకోళ్ళసంపదకూడా విస్తారమైనదే. 1966 లెక్కల ప్రకారము మనదేశంలో సుమారు 1150 లక్షల కోళ్లున్నాయి.

మన వ్యవసాయపు పనులకై పశువుల

—తరువాయి 10వ పేజీలో

# జొన్న రకాలు, సాగు

స్థానిక రకములకు బదులుగా సి ఎస్ హెచ్- 1, సి ఎస్ హెచ్- 4, సి ఎస్ హెచ్- 5 మొదలైన సంకరజొన్న రకములను వర్షాధారముతో ఎక్కువపంట పండించవచ్చును. వీటిలో సిఎస్‌హెచ్-1, సిఎస్‌హెచ్-4 జొన్నవిత్తనములు రైతులకు పుష్కలముగా లభించగలవు.

పై రకములుకాక, 370, 302, స్వర్ణ, 148, సిఎస్-35-41, 604, 329 రకాలు కూడా పై సంకరరకములవలెనే ఎక్కువ పంటనిచ్చే జొన్నరకాలు.

## విత్తనములను చల్లేసమయం

ఖరీఫ్ ఋతువులో ఋతుపవన వర్షములు ప్రారంభముకాగానే జొన్న విత్తనములను చల్లుటవలన పంటకు మొవ్వుఈగ బాధలేకపోవుటయేగాక, ఎక్కువ పంట పండుతుంది. ఈ విధముగా అదను లో విత్తనములను చల్లుటకు అవకాశము ఏమీవుండదు.

## మొక్కల సంఖ్య

స్థానికరకములవలెకాక పైన పేర్కొన్న జొన్న రకములను హెక్టారుకు 1,50,000 నుండి 2,00,000 మొక్కలు వుండునట్లు ఒత్తుగా చల్లుటవలన గరిష్ట పరిమితిలో పంటను పండించుటకు వీలౌతుంది. దీనికి హెక్టారుకు 4 నుండి 5కి.గ్రా. విత్తనములు కావలసివుంటాయి. వీటికి అయ్యే ఖర్చు కూడా చాలా తక్కువే. మొక్కకు, మొక్కకు మధ్య 4 నుండి 6 అం., వరుసకు, వరుసకుమధ్య 18 అం. దూరము వుండునట్లు చూడాలి.

## చీడలు పట్టకుండా జాగ్రత్త

సాధారణముగా పై జొన్నరకములకు

—తరువాయి 10వ పేజీలో


భూసార అభివృద్ధికి, పుష్కలపంటలకు శ్రేష్ఠమైనవి

కాపర్, జింక్, ఐరన్, బోరాక్స్ మెగ్నీషియం, కాల్షియం వగైరాల లోపాన్ని పూరించే మేలురకం ఎరువులు

చేతక్ బ్రాండ్

మైనర్ ఎరువులు

ఈ సర్టిఫైడ్ రకం మైనర్ ఎరువులు వరి, ప్రత్తి, పొగాకు, వేరుశనగ సజ్జపైర్లకేగాకుండా అన్నిరకాల కాయగూరల పైర్లకు, పండ్లతోటలకు వేర్వేరుగా తయారుచేయబడ్డాయి. దుక్కిలో వేయడానికి 3 కేజీల ప్యాకింగ్‌లోనూ, స్ప్రే చేయడానికి 1200 గ్రాముల ప్యాకింగ్‌లలోనూ, సీల్డు టిన్నులలోనూ దొరుకుతాయి.

—వివరాలకు—

నరేంద్ర ఫెర్టిలైజర్స్

రైల్వేస్టేషన్ రోడ్డు

కావలి


పాయిజైరు

## కన్నవారి కలలు

"రసిక్"

పిల్లల భవిష్యత్తనే వృక్షంచుట్టూ
అల్లుకుంటూనేవుంటాయి
కన్నవారి ఆశాలతలు
చిన్నల భావినిగూర్చి తల్లిదండ్రులు కనులు
కంటూనేవుంటాయి కమ్మని బంగారుకలలు
ఎదలోవారికి పొంగివస్తుంటాయి
కీర్తి జాలు

పెద్దవాడు కావాలి ఇంజనీరు
చిన్నవాడు కావాలి డాక్టరు
ఉన్నదొక్కటే గుంట
దానికే కలెక్టరో రావాలి అంట
కోర్కెలిలా పైపైకి తీగసాగుతూ వెడతాయి
స్వప్నలోకాల్లోని మేడల్లా
తాజ్ మహల్ గోడల్లా.

వర్షన సాగిపోతుంది
కాలమనే 'కాడిలాక్' కారు.

అయిదేళ్ళు చదువు పదేళ్ళు చూసి
ఎట్టకేలకింజనీరైన పెద్దవాడు
పదేళ్ళుగా నిరుద్యోగంలోనుంటూ
ఉచితంగా సర్వే చేస్తున్నాడు రోడ్లు.

విసుగుచెందని విక్రమార్కునిలా
"అనాటమీ"పై ఆరవ దండయాత్రకు
అవసరమైన బాణుక్కులు
పుచ్చుకుంటున్నాడు
కాబోయే వైద్యుడు.

కలెక్టరు భార్యకావలసిన చిన్నది
బిక్కెట్టు కలెక్టరును ప్రేమించి
గవ్వలివ్వగా సక్స్ పెళ్ళి చేసుకున్నది

పిల్లలనుగూర్చి పెద్దవాళ్ళు
కంటూనేవుంటారు కలలు
ఆపిల్లలు పెద్దలై పిల్లలను కంటూనేవుంటారు
ఈ పెరిగిన పిల్లలు ఆ పుట్టిన
పిల్లలనుగూర్చి
ఆశించుతూనేవుంటారు కలలు.

### జమీన్ రైతు చందా

| | |
|---|---|
| సంవత్సరం చందా | రు 20-00 |
| 6 మాసములకు | రు 11-00 |
| విడిప్రతి | 0-40 |

